శ్రీ బాల ముకుందాష్టకమ్

- భావార్థముతో -



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

శ్రీ బాల ముకుందాష్టకమ్

01. కరారవిందేన పదారవిందం
ముఖారవిందే వినివేశయంతం।
వటస్య పత్రస్య పుటే శయానం
బాలం ముకుందం మనసా స్మరామి॥

పద్మముల వంటి చేతులు, పద్మములవంటి పాదములు కలిగి, కాలి బొటనవేలును పద్మమును తలపించు నోటియందుంచుకొని మఱ్ఱియాకుపై శయనించిన బాల ముకుందుని సుందర రూపమును నా మనస్సునందు స్మరించుచున్నాను.

02. సంహృత్య లోకాన్ వటపత్ర మధ్యే
శయాన మాద్యంత విహీన రూపం।
సర్వేశ్వరం సర్వ హితావతారం
బాలం ముకుందం మనసా స్మరామి॥

జగత్తును యావత్తు వటపత్రములో ఇమిడ్చి, ఆద్యంతములు లేని దివ్య రూపముతో, లోకాలకు ప్రభువైనవాడు, లోక శ్రేయస్సుకై అవతరించినవాడు, వటపత్రముపై శయనిస్తున్న బాల ముకుందుని సుందర రూపమును నా మనస్సునందు స్మరించు చున్నాను.

03. ఇందీవర శ్యామల కోమలాంగం
ఇంద్రాది దేవార్చిత పాదపద్మం।
సంతాన కల్పద్రుమ మాశ్రితానాం
బాలం ముకుందం మనసా స్మరామి॥

నీలమేఘఛాయ కలిగిన మృదువైన శరీరము కలవాడు, ఇంద్రాది దేవతలచే పూజలందుకొని, వారికి కల్పతరువు వలే కోరిన కోరికలు తీర్చి ఆశ్రయమును యిచ్చు బాల ముకుందుని సుందర రూపమును నా మనస్సునందు స్మరించుచున్నాను.

04. లంబాలకం లంబిత హారయష్టిం
శృంగార లీలాంకిత దంతపంక్తిం।
బింబాధరం చారు విశాల నేత్రం
బాలం ముకుందం మనసా స్మరామి॥

పొడవైన ఉంగరముల జుత్తు కలవాడు, పొడవైన మాల ధరించినవాడు, ప్రేమ వర్షించు మనోహరమైన పలువరుస కనిపించే నవ్వుతో, దొండపండు వంటి పెదవులతో, సుందరమైన విశాల నేత్రాలతో నున్న బాల ముకుందుని సుందర రూపమును నా మనస్సునందు స్మరించు చున్నాను.

05. శిక్యే నిధాయాద్య పయోదధీని
బహిర్గతాయాం వ్రజనాయికాయాం।
భుక్త్వా యథేష్టం కపటేన సుప్తం
బాలం ముకుందం మనసా స్మరామి॥

నందవ్రజంలోని గోపికలు ఇంటిలో లేని సమయంలో ఉట్టెలలో వ్రేలాడుచున్న కుండలలోని పాలు, పెరుగు దొంగిలించి, ఎంతో ఇష్టంతో ఆరగించి, ఏమి తెలియని వానివలే నిద్రపోయినట్లు నటించుచున్న బాల ముకుందుని సుందర రూపమును నా మనస్సునందు స్మరించుచున్నాను.

06. కలిందజాంత స్థితకాలియస్య
ఫణాగ్రరంగే నటనప్రియంతం।

తత్పుచ్ఛహస్తం శరదిందువక్త్రం
బాలం ముకుందం మనసా స్మరామి॥

యమునా నదిలో నివసించు కాళిందుని తోకను ఒక చేతబట్టి, కాళిందుని పడగలపై ఆనందముతో నృత్యముచేసి కాళిందుని మదమణచిన, శరత్కాల చంద్రకాంతి వంటి మోముగల బాల ముకుందుని సుందర రూపమును నా మనస్సునందు స్మరించు చున్నాను.

07. ఉలూఖలే బద్ధ ముదారశౌర్యం
ఉత్తుంగయుగ్మార్జున భంగలీలం।
ఉత్పుల్ల పద్మాయత చారునేత్రం
బాలం ముకుందం మనసా స్మరామి॥

తల్లి యశోదచే రోటికి కట్టబడిననూ కలత చెందక ధైర్యముతో నున్నవాడు, రెండు పెద్ద మద్దిచెట్లను కూల్చి దివ్య లీలలను చూపినవాడు, కమలరేకులవలే వికసించిన సుందరమైన నేత్రములు కలవాడు అగు బాల ముకుందుని సుందర రూపమును నా మనస్సునందు స్మరించుచున్నాను.

08. అలోక్య మదుర్ ముఖమాదరేణ
స్తన్యం పిబంతం సరసీరుహాక్షం।
సచ్చిన్మయం దేవమనంతరూపం
బాలం ముకుందం మనసా స్మరామి॥

తల్లి వద్ద పాలు త్రాగుచూ, కమలములవలే నున్న కళ్ళతో తన తల్లి ముఖంలోకి చూస్తున్నవాడు, అనంతమైన, పరిశుద్ధమైన జ్ఞానము కలిగి, దివ్య రూపముతో విరాజిల్లు చున్న బాల ముకుందుని సుందర రూపమును నా మనస్సునందు స్మరించుచున్నాను.

ఇతి బాలముకుందాష్టకమ్ సంపూర్ణమ్




Lord Krishna